క్లుప్తంగా

చురుగ్గా శ్మశాన వాటిక అభివృద్ధి పనులు



మేథినరావుపాలెంలో శ్మశాన వాటికలో అభివృద్ధి పనులు చేస్తున్న దృశ్యం

దెందులూరు: మేథినరావుపాలెంలో సర్పంచ్ ఎం.దుర్గాకుమారి రాజు ఆర్థిక సాయంతో శ్మశానాన్ని ఆధునీకరించారు. గ్రామంలో అంత్యక్రియలకు సౌకర్యవంతంగా ఉండేందుకు తన వంతు సహాయంగా శ్మశానాన్ని ఆధునీకరణ పనులు చేపట్టినట్టు సర్పంచ్ వివరించారు. గ్రామస్తులు, సర్పంచ్‌కి అభినందనలు తెలిపారు.

ఘనంగా గౌరీ దేవి సంబరాలు

దెందులూరు: పోతునూరులో గౌరీ దేవి సంబరాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బుధవారం ఆలయ కమిటీ సభ్యులు భక్తులు అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేసి పూజలు, ఆలయ ప్రదక్షిణలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారిని శిరస్సుపై ఉంచుకుని ఊరేగింపుగా గ్రామోత్సవం నిర్వహించారు. ఈనెల 2న ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కమిటీ సభ్యుడు దొడ్డి అప్పారావు, ఆడారి దుర్గా అప్పారావు, కన్నాబ్బాయి. రావేటి వీరబాబు, బొడ్డేటి శేషు, దొడ్డే అంజిబాబు, భీశెట్టి నూకరాజు ఉన్నారు.

బాల్‌బ్యాడ్మింటన్ పోటీలో కైకరం విద్యార్థి ప్రతిభ

ఉంగుటూరు: కై కరం హైస్కూలు విద్యార్థి కామాటి లోహిత్ మణికంఠ రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలో ప్రతిభ చాటి ప్రశంసా పత్రం అందుకున్నాడు. స్కూలు గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 విభాగంలో ఇటీవల బ్రాహ్మణగూడెంలో నిర్వహించిన పోటీల్లో మణికంఠ పాల్గొని సత్తాచాటారు. జిల్లాస్థాయి పోటీలో ఎంపికై, శ్రీకాకుళం జిల్లా కేశవరావు పేటలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొని ప్రశంసాపత్రం సాధించారు. విద్యార్థి మణికంఠను, శిక్షణనిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు నాగసుధ, ఇ.పాపాయమ్మను హెచ్ఎం ప్రసాదరావు అభినందించారు.

మార్కెట్ యార్డు ప్రహరీ నిర్మాణం

పెదవేగి : ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధికి ఎంతో కృషి చేస్తోందని దెందులూరు వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ అప్పన కనకదుర్గాప్రసాద్ అన్నారు. పెదవేగి మండలం లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని నియోజకవర్గ మార్కెట్ యార్డు ప్రహరీ నిమిత్తం స్థానిక ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి సహకారంతో రూ.50 లక్షలు మంజూరు చేయించారని చెప్పారు. దీనికి సంబంధించి పనులు చురుగ్గా సాగుతున్నాయని తెలిపారు.

విలువలతో కూడిన విద్యను అందించాలి

పెదవేగి : విలువలతో కూడిన విద్యను అందించాలని పెదవేగి మండలం విద్యాశాఖ అధికారి చల్లగొళ్ళ బుద్ధ వాస్ అన్నారు. బుధవారం పెదవేగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందూరు, పెదవేగి, కూచిపూడి, కాంప్లెక్స్‌ల పరిధిలోని ఉపాధ్యాయులకు ఎంఈఓ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు ఉన్నత విలువలతో కూడిన విద్య బోధన అందించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పెదవేగి జెడ్ పి హెచ్ఎస్ హెచ్ఎం ఎడ్వర్డ్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగనన్న గోరుముద్దకు వంట పాత్రల పంపిణీ

ఉంగుటూరు: నాణ్యమైన ఆహారం తయారు చేసి విద్యార్థులకు అందజేయాలని ఉంగుటూరు ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి అన్నారు. బుధవారం స్థానిక ఎంఈవో కార్యాలయం వద్ద వంటసామగ్రిని పంపిణీ చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ చిన్నారులకు పోషక విలువలతో కూడిన ఆహారం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మండలంలోని 68 పాఠశాలలకు వంటపాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆఫీసు సూపరింటెండెంటు ఆంజనేయులు, మండల విద్యాశాఖాధికారి 2 కె. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విద్యార్థులు ర్యాంగింగ్‌కి దూరంగా ఉండాలి

దెందులూరు: విద్యార్థులు ఎట్టి పరిస్థితిల్లోనూ ర్యాంగింగ్ జోలికి వెళ్లరాదని, జూనియర్లు, సీనియర్లు కుటుంబ సభ్యుల మాదిరిగా కలిసి మెలసి ఉండాలని గోపన్నపాలెం ప్రభుత్వ వ్యాయామ విద్యా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ నతానియేలు అన్నారు. బుధవారం కళాశాలలో ఫ్రెషర్స్ వేడుకలు నిర్వహించారు. సీనియర్ విద్యార్థులు నూతనంగా కాలేజీకి వచ్చిన విద్యార్థులను ఘనంగా ఆహ్వానించారు. సీనియర్లకు జూనియర్లు వీడ్కోలు పలికారు. ఏలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. గిరిబాబు, గన్నవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. నిర్మల కుమారి మాట్లాడుతూ విద్యార్థులు నిరంతర సాధన, పట్టుదల క్రమశిక్షణతో ఎంచుకున్న లక్ష్యాలను అధిగమించేందుకు కృషి చేయాలన్నారు. ప్రిన్సిపాల్ నతానియేలు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు అండగా నిలిచిన సీఎం జగనన్న

- పెదవేగి ఎంపీపీ తాతా రమ్య
- గ్రామాల్లో ఉత్సాహంగా 'వై ఏపీ నీడ్స్ జగన్'



పెదవేగి: ప్రజలకు ఉద్దేశించి మాట్లాడుతున్న ఎంపీపీ తాతా రమ్య



దెందులూరు: సోమవరప్పాడులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు



ఉంగుటూరు: అభివృద్ధి సంక్షేమం ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న మరడ మంగరావు



నిడమర్రు: క్రొవ్విడిలో సంక్షేమ బ్రోచర్స్ లబ్ధిదారులకు అందిస్తున్న నేతలు

పెదవేగి : ఎన్నికల సమయంలో సీఎం జగనన్న ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చి ప్రజలకు అండగా నిలిచారని పెదవేగి ఎంపీపీ తాతా రమ్య అన్నారు. జగనన్న ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరిస్తూ సాగే ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం బుధవారం పెదవేగి మండలం కొప్పులవారిగూడెంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెదవేగి ఎంపీపీ పాల్గొన్నారు. ముందుగా స్థానిక సర్పంచ్ చలపాటి మణిసంజీవరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ నాయకులు పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఈ నాలుగున్నరేళ్లలో పరిపాలనా సంస్కరణలు, వినూత్న కార్యక్రమాల ద్వారా దేశమంతా ప్రశంసించేలా మన రాష్ట్రం సాధించిన పురోభివృద్ధిని అందరికీ క్షుణ్ణంగా తెలియజెప్పేలా, గత సర్కారుకు – వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసాన్ని చాటి చెప్పేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమానికి రూపకల్పన చేశారని తెలిపారు. జగనన్న పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చెప్పేందుకు ఇంటింటికీ పార్టీ శ్రేణులు వెళుతున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికలలో వైఎస్సార్ సీపీకి ఘన విజయం అందించాలని ప్రజలను ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ముందుగా సంక్షేమ పథకాల ప్రదర్శన ఫ్లెక్సీని ఎంపీపీ, సర్పంచ్‌ల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాతా రమ్య, సర్పంచ్ చలపాటి మణిసంజీవరావు, ఎంపీటీసీ యర్రా సలోమి, వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు జానంపేట బాబు, పెదవేగి సొసైటీ చైర్‌పర్సన్ పెనుమాక వెంకట సుబ్బారావు, ఈఓఆర్డీ శ్రీనివాసులు, మేడికొండ కృష్ణారావు, ఇతర నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

98 శాతం సమస్యలు పరిష్కారం

దెందులూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను 98 శాతం అమలు చేసి అన్ని వర్గాల ప్రజల ఆదరణాభిమానాలు చూరగొన్నారని వైఎస్సార్ సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు అన్నారు. బుధవారం రాత్రి సోమవరప్పాడులో వైస్ ఎంపీపీ వేమూరి జితేంద్ర, సర్పంచ్ సరిగే నాగరాజు, సొసైటీ చైర్మన్ వేమూరి బసవపున్నయ్య ఆధ్వర్యంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. తొలుత పార్టీ పతాకాన్ని కామిరెడ్డి నాని ఆవిష్కరించారు. నాలుగున్నరేళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ వివరాలతో కూడిన బోర్డులను ఆవిష్కరించారు. మాజీ సొసైటీ చైర్మన్ సాంబశివరావు, వలంటీర్లు, గృహసారథులు, నాయకులు, గ్రామపెద్దలున్నారు.

నాచుగుంటలో పల్లెకు పోదాం

ఉంగుటూరు: నాచగుంట పంచాయతీలో పల్లెకు పోదాం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. నాచుగుంట పంచాయతీ ఆఫీసు వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలవేశారు. రూ.34 కోట్ల వ్యయంతో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల ఫ్లెక్సీ బోర్డును మంగరావు ఆవిష్కరించారు. అనంతరం యర్రమళ్లలో వైఎస్ విగ్రహానికి పూలమాలవేసి, ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. సర్పంచి ఏలేటి సునీత అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మరడ మంగరావు, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, సచివాలయాల మండల కన్వీనర్ పెనుగొండ బాలకృష్ణ, జిల్లా పంచాయతీరాజ్ విభాగం పార్టీ అధ్యక్షుడు పుప్పాల గోపి, రాజేంద్రప్రసాదు, గ్రామపార్టీ అధ్యక్షుడు కేశగాని సుబ్బారావు, నాయకులు పొన్నాడ మునేశ్వరరావు, కొండపల్లి శ్రీనివాసరావు, బొప్పిడి ప్రతాప్, గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ సారధికి ఓటుతో మద్దతు తెలుపుదాం

నిడమర్రు: సంక్షేమ సారధి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఓటు ద్వారా ప్రజలు మద్దతు తెలపాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ అన్నారు. బుధవారం క్రొవ్విడి గ్రామ సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమానికి ఆపార్టీ మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యకుమార్ మాట్లాడుతూ గత 53 నెలలుగా గ్రామంలో జరిగిన అభివృద్ధి, అందించిన సంక్షేమంపై రూపొందించిన బోర్డును సత్యకుమార్ పార్టీ శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు. గ్రామంలో నిర్మించిన జెండా వేదిక వద్ద పార్టీ జెండాను ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి ఎగురవేసారు. ఈ కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ నౌడు అచ్యుతరామారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు, ఉప సర్పంచ్ ధనుకొండ బుజ్జి, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ సలీమ్, సచివాలయ కన్వీనర్ బి. కన్నబాబు. సర్పంచ్ దాసే ఝాన్సీ, ధనుకొండ లక్ష్మయ్య, ఎండీ షకీల్, వాకమూడి అప్పారావు, దాసే శ్రీను, వేడిగంజి సామ్యేలు. జి. శంకరం, ఎండీ కాలేష్ , ధనుకొండ శ్రీనివాస్ తదితరులున్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



కరాటే పోటీ విజేతలకు పతకాలు అందిస్తున్న దృశ్యం

ఉంగుటూరు: నారాయణపురం అరవింద శత జయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలోని కళాశాల స్థాయి కరాటే పోటీలు నిర్వహించారు. వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. పరిశీలకులుగా బీఎల్ నారాయణ, ఇబ్రహీం, బేగ్ పనిచేశారు. పోటీల్లో 21 మంది పురుషులు, 18 మంది మహిళలు వేర్వేరు కళాశాలలు నుంచి ప్రాతినిథ్యం వహించారు. నన్నయ విశ్వవిద్యాలయం తరపున మహిళల నుంచి ఎస్.శరణ్య (ఆదిత్య, భీమవరం), కె.మహాలక్ష్మి, (ఆదిత్య, భీమవరం) ఎం.ప్రీతి శ్రీజ, (సెంట్‌థెరిసా, ఏలూరు), వె.మాధురి(కాకినాడ, ఎస్‌డీ కళాశాల), పి. శ్రీవిద్య (ఆర్ట్స్ కాలేజీ, రాజమండ్రి), నాగాలహరి(డైట్ కాలేజీ, రాజమండ్రి), ఎంపికయ్యారని ఆర్గనైజింగు కార్యదర్శి, కళాశాల పిడి రాజమారిసన్ వివరించారు. పురుషుల విభాగంలో పి.పవన్‌కుమార్ (ఎస్ ఎ ఎస్ కళాశాల, నారాయణపురం), ఎల్ ప్రదీప్‌కుమార్ (ఆదిత్య, రాజమండ్రి), కె.ఎ.రామకృష్ణ, (డైట్ కాలేజీ, రాజమండ్రి), సీహెచ్ శ్రీసత్యవంశీ(ఆదిత్య,భీమవరం), సీహెచ్ శరణ్ మణికంఠ (ఆదిత్య, భీమవరం), పి.విజ(ఆర్ట్స్ కాలేజీ, రాజమండ్రి), బి.ప్రవీన్‌కుమార్ (గొల్లలమామిడాడ) ఎంపికయ్యారు. పోటీలను కళాశాల కమిటీ చైర్మన్ కూనపరాజు సీతారామరాజు, ప్రిన్సిపాల్ టీకే విశ్వేశ్వరరావు ప్రారంభించారు. విజేతలకు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆదిరెడ్డి సత్యనారాయణ, ప్రిన్సిపాల్ వీటీకే విశ్వేశ్వరరావు, ఆర్గనైజింగు కార్యదర్శి రాజామారిసన్ అందించారు.

వైభవంగా భక్తాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ పూజలు



ద్వారకాతిరుమల వేంకటేశ్వరస్వామి ప్రచార రథం గోపినాథపట్నంలో ప్రదర్శన



భక్తాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో అభిషేకం నిర్వహిస్తున్న మంత్రి కొట్టు సత్యనారాయణ

ఉంగుటూరు: వేదమంత్రోచ్చరణ నడుమ గోపినాథపట్నంలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో విశేష పూజలు రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. మూడో రోజైన బుధవారం స్వామివారికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. పంచామృతాలతో క్షీరాభిషేకం మంత్రి కొట్టు సత్యనారాయణ నిర్వహించారు. ఈ పూజలన్నీ భక్తాంజనేయస్వామి, ఆయన వాహనమైన ఒంటె, సీతారామలక్ష్మణ విగ్రహాలకు నిర్వహించారు. ఆగమ వాచస్పతి డా.వేదాంతం రాజగోపాల చక్రవర్తి బ్రహ్మత్వంలో పూజలు నిర్వహించారు. ఆరుగురు వేదాంత సంస్కృతి పండితులు రామాయణ పారాయణం నిర్విరామంగా చేస్తున్నారు. 32 మంది ద్వారకాతిరుమల నుంచి ప్రత్యేకంగా వచ్చిన రుత్వికులు హోమాలు నిర్వహించారు. గోపినాథపట్నం సర్పంచి పుత్సకాయల విష్ణుమూర్తి ఆధ్వర్యంలో శానిటేషన్ చేయిస్తున్నారు. రాష్ట్రంలోని పలు ఆలయాల ఈవోలు, ప్రజాప్రతినిధులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

వర్ధినేడి సాయిని పరామర్శించిన వాసుబాబు

భీమడోలు: భీమడోలు వైఎస్సార్ సీపీ సీనియర్ నేత వర్ధినేడి సాయిని బుధవారం ఎమ్మెల్యే పుప్పాల వాసు బాబు పరామర్శించారు. ఇటీవల వర్ధినేడి సాయి తండ్రి రిటైర్డ్ టీచర్ వర్ధినేడి కృష్ణమూర్తి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో భీమడోలులోని సాయి ఇంటికివెళ్లి కుటుంబ సభ్యులను వాసుబాబు పరామర్శించి ఓదార్చారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి



మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ

పెదపాడు: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు పూర్తి స్థాయిలో వివరించాల్సిన బాధ్యత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులపై ఉందని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ తెలిపారు. పెదపాడు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం పెదపాడు ఎంపీపీ బత్తుల రత్నకుమారి అధ్యక్షత నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీపీ శాఖల వారీగా వివిధ శాఖల మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న చైర్ పర్సన్ పద్మశ్రీ మాట్లాడుతూ మండలంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులు పూర్తి స్థాయిలో చేస్తున్నట్లు తెలిపారు. వంగాయగూడెం పెరికీడు రహదారి మినహా అన్ని రహదారులు పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బత్తుల రత్నకుమారి మాట్లాడుతూ మండలంలోని అధికారులంతా గ్రామ స్థాయి నాయకులతో సమన్వయం చేసుకుని పాలన అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, మండల ఉపాధ్యక్షులు అప్పన పద్మావతి, రెడ్డి స్వర్ణకుమారి, ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్, పెదపాడు ఎంపీడీవో ఎస్ సూర్యకుమార్, తహసీల్దార్ జీ విజయకుమార్ రాజు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

పెదపాడు: ప్రభుత్వం విద్యార్థులు చదువులకోసం రూ.కోట్లాది నిధులు ఖర్చు చేస్తోందని వాటిని సద్వినియోగం చేసుకుని పదో తరగతితో ఉత్తమ ఫలితాలు సాధించాలని జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ తెలిపారు. పెదపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను చైర్‌పర్సన్ పద్మశ్రీ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు జిల్లా అంతటా ఈ ఏడాది ప్రత్యేక మెటీరియల్ అందిస్తున్నామని చెప్పారు. అనంతరం స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొన్నారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, ఎంఈఓ సబ్బితి నర్సింహమూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పీ వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయుడు రంగమోహన్, శరత్‌బాబు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

భీమడోలు: కేంద్ర ప్రభుత్వ పథకాలకు అర్హత గల ప్రతి ఒక్కరికీ పథకాలు చేరేలా సచివాలయ ఉద్యోగులు తమ వంతు కృషి చేయాలని భీమడోలు ఎంపీడీవో సీహెచ్ పద్మావతిదేవి అన్నారు. మండలంలోని దుద్దేపూడి, కోడూరుపాడు, కోరుకల్లు గ్రామాల్లో బుధవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎల్ఈడీ స్క్రీన్‌తో కూడిన ప్రచార రథం గ్రామాల్లో పర్యటించింది. ఈ సందర్భంగా కోడూరుపాడు, దుద్దేపూడి గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభలకు సర్పంచులు మానుకొండ నాగేశ్వరరావు, నీలం శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో సీహెచ్ పద్మావతిదేవి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ పథకాలు వాటి అమలు, ఇతర అంశాలపై గ్రామసభలో వివరించారు. వ్యవసాయ శాఖ పరిధిలో ఆధునాతన సేద్యంతో భాగంగా వినియోగించే డ్రోన్ సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ సుందరి, ఏవో ఎస్‌పీవీ ఉషారాణి, ఎంపీటీసీ విజయభాను, గ్రామ కార్యదర్శి డి.వెంకట్రావు, బీజేపీ మహిళా జిల్లా కార్యదర్శి ఎం.కృష్ణకుమారి, మండల బీజేపీ అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్‌పటేల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీక్షిత్ భారత్ సంకల్ప యాత్ర

దెందులూరు: గాలాయిగూడెంలో బుధవారం వీక్షిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఆర్‌బీకేలో గాలాయిగూడెం సర్పంచ్ చిలకా వెంకట సుబ్బారావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సంకల్ప యాత్ర ప్రాధాన్యతను ఎంపీటీసీ సొంగా ప్రమీలా రాణి వెంకటేశ్వరరావు వివరించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ తోట అచ్చియ్య, అంబటి లక్ష్మణరావు, మునునూరి వెంకటేశ్వరరావు, శ్రీధర్, రాజేష్ పాల్గొన్నారు.

రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి జగన్

- అసైన్డ్ భూములపై రైతులకు శాశ్వత పట్టాలు
- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు



భీమడోలులో రైతులకు పట్టాలను అందిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

భీమడోలు: రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, వారి కష్టాలను తొలగించి అండగా ఉండేందుకు అనేక పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. అసైన్డ్ భూమి రైతులకు సర్వహక్కులు కల్పించి శాశ్వత పట్టాలు అందిస్తున్న ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే వాసుబాబు అన్నారు. భీమడోలు తహసీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం ఉంగుటూరు నియోజకవర్గ స్థాయిలో అసైన్డ్ భూములు నిషేధిత జాబితా నుంచి తొలగించి యాజమానులు, వారి వారసులకు వ్యవసాయ భూ పట్టాల పంపిణీ కార్యక్రమం సర్పంచ్ పాము సునీతామాన్ సింగ్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పుప్పాల వాసు బాబు మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తన సుదీర్ఘ పాదయాత్రలో నవరత్న పథకాలు ప్రకటించి అధికారంలోకి రాగానే వాటిన్నింటినీ అమలు చేసారన్నారు. పాదయాత్ర సమయంలో కొంత మంది అసైన్డ్ భూముల రైతులు కలిసి తాము దశాబ్దాల క్రితం పట్టాలు పొంది నిబంధనలకు అనుగుణంగా సాగు చేసుకుంటున్నామని, కుటుంబ అవసరాలు పెరగడం కారణంగా సదరు భూముల విలువలు పెరిగినప్పటికీ వాటి ఫలితాన్ని అనుభవించే హక్కు లేకపోయిందని, తమకు భూములపై సంపూర్ణ హక్కులు కల్పించాలని కోరారని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం 22(ఏ) నిషేధిత జాబితా నుంచి తొలగించి రెవెన్యూ చట్టం 35/2023 ప్రకారం 20 ఏళ్ల దాటిన అసైన్డ్ లబ్ధిదారులు తమ స్వాధీనంలో ఉన్న భూములపై సంపూర్ణ హక్కులు కల్పించేందుకు నిర్ణయించారన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి దశాబ్దాల కాలం నాటి సమస్యలను పరిష్కరించి నిబంధల మేరకు వారి భూములపై వారికే హక్కులు కల్పించేలా చట్టం తెచ్చి, వారికి పట్టాలు ఇవ్వడం సాహసోపేతమైన చర్య అన్నారు. ఇకపై పట్టాలు పొందిన వారు ప్రైవేటు భూమి తరహాలో కార్యకలాపాలు సాగించుకోవచ్చునన్నారు. ఈ పట్టాలను సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వావలంబన సాధించాలన్నారు. అనంతరం భీమడోలు 38, ఉంగుటూరు 10 మంది రైతులకు పట్టాలను అందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, ఎంపీపీలు కనమాల రామయ్య, గంటా శ్రీలక్ష్మీలు, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమాజూనియర్, తహసీల్దార్లు ఎం.ఇందిరాగాంధీ, ఏవీ రమణ, ఎంపీడీవో సీహెచ్ పద్మావతి, రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, సర్పంచులు దాయం సుజాత ప్రసాద్, మానుకొండ నాగేశ్వరరావు, ఎంపీటీసీలు దాసరి విజయభాను, గంటా శ్రీనివాస్, ఆజామ్, మండల సచివాలయాల కన్వీనర్ మద్దుల రాజా, గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దాల అప్పారావు, పోలసానిపల్లి మాజీ ఉపసర్పంచ్ అంబటి నాగేంద్రప్రసాద్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

జగనన్న చరిత్ర సృష్టించారు

దెందులూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చరిత్ర సృష్టించారని, నివసించడానికి సొంత గూడు లేని వారికి స్థలం, ఇంటి నిర్మాణానికి రుణం మంజూరు చేయడమే కాకుండా 20 ఏళ్లుగా డీకేడీ పట్టాదారు, వారసులకు అధీనంలో ఉన్న అసైన్డ్‌మెంట్ భూములను 22ఎ జాబితా నుంచి తొలగించి వారికి సంపూర్ణ హక్కులు కల్పించారని వైఎస్సార్ సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని హర్షం వ్యక్తం చేశారు. సర్పంచ్‌గా మండల కన్వీనర్‌గా తన హయాంలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి ప్రత్యేక చొరవతో శ్రీరామవరంలో 2.59 ఎకరాల డీకేడీ భూమిని 22 ఎ నుంచి తొలగించి ఐదుగురు లబ్ధిదారులకు సంపూర్ణ భూ హక్కు పత్రాలు, భూ బదలాయింపు, అమ్ముకునే వెలుసుబాటను కల్పించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. శ్రీరామవరంలో ఐదుగురు లబ్ధిదారులకు పత్రాలను అందించడంపై గ్రామ వార్డు సభ్యులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.